01ATP26_01ATP26.qxd 26-03-2023 PM 11:08 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 27 మార్చి 2023 పేజీలు : 04




మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన తిరుమల, తిరుపతిని ఏం చేయాలనుకున్నారు

- దూమపానం లేని చోట గంజాయి డ్రగ్స్ ఏంటి
- దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడినా మూలాలు ఏపీలో ఉంటున్నాయి
- అనంతపురంలోని నివాసంలో మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో**

ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న తిరుమలను వైసీపీ నాయకులు ఏం చేయాలనుకుంటున్నారో.. అర్థం కావడం లేదని మాజీ మంత్రి పరిటాల సునీత అనంతపురంలోని తన నివాసంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం అక్కడ పొగ తాగడం కూడా నిషేధమని అలాంటి చోటమద్యం బాటిళ్లు గంజాయి డ్రగ్స్ దొరుకుతున్నాయని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిత ంయ గోవింద నామం వినిపించే చోట అసాంఘీక కార్యకలాపాలు ఏంటని ప్రశ్నించారు. ఇతర ప్రాంతాల్లో ఎలాగో మీఆగడాలు ఉన్నాయి. కనీసం తిరుమలలో అయినా మీ పాలన తీరు మార్చుకోవడం లేదంటూ ధ్వజమెత్తారు. ఇటీవల టీటీడీ కాంట్రాక్టుఉద్యోగి నుంచి గంజాయి స్వాధీనం చేసుకున్న సంఘటన మీద ఆమె తీవ్రంగా స్పందించారు. ఇది ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన సంఘటన అటూ ఆగ్రహం వ్యక్తం చేశ్మారు. నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో వార్షిక నివేదిక ప్రకారం గంజాయి రవాణాలో ఆంధ్ర ప్రదేశ్ అగ్రస్థానంలో ఉందన్నారు. దేశంలో పట్టుబడిన 7.5 లక్షల కిలోల గంజాయిలో 2021లో ఒక్క ఆంధ్రప్రదేశ్ నుంచి 26 శాతం పట్టు బడ్డాయంటే మీ పాలన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ప్రజలకు మంచి చేయడంలో వైసీపీ ప్రభుత్వం ముందు వరుసలో ఉండదని, ఇలాంటి వాటి విషయంలో మాత్రం అగ్రస్థానంలో ఉంటుందన్నారు. తిరుమలలో పవిత్రతకు దెబ్బతీసే విధంగా ఎవరు వ్యవహరించినా.. దేవుడు శిక్షించడం ఖాయమన్నారు.









## కూలుస్తారా..కూలి ప్రాణనష్టం వాటిల్లేదాకా..

# రాజకీయం చేస్తారా..?

- ఇంజనీరింగ్ నిపుణులు సూచించి రెండేళ్లైనా ఎవరికోసం ఈ నిర్లక్ష్యం..!- ప్రాణనష్టం వాటిల్లితే 'అధికార' 'పాలకవర్గం'బాధ్యత వహిస్తారా..?-
నేటి 'కౌన్సిల్'లో అయినా తీర్మానిస్తారో లేదో వేచి చూడాల్సిందే..?- ఇదండీ..పాతవూరు 'మున్సిపల్' షాపింగ్ కాంప్లెక్స్' దుస్థితి.!!



కమిషనర్ జి.రమణారెడ్డి

**అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త**

అకాల వర్షాలు.. ఎపుడు కూలుతుందో తెలియదు.. ఇంజనీరింగ్ నిపుణులు ఆ కాంప్లెక్స్ వినియోగించ కూడదని దాదాపు రెండేళ్ల క్రితం 'మున్సిపల్'కు సూచించినా పెడచెవిన పెట్టేశారు.. ఏదేని అకాలవర్షం పడి ప్రాణ నష్టం వాటిల్లితే.. 'అధికార' 'పాలకవర్గం' బాధ్యత వహిస్తారా..? లేకుంటే నేడు నిర్వహించే కౌన్సిల్ సమావేశం లోనైనా ఏదేని నిర్ణయం తీసుకుం టారా.. లేకుంటే ఎందుకు,ఎవరికోసం ఈనిర్లక్ష్యం చేస్తున్నారన్నది ప్రశ్నార్థకంగా మారిపోతుందని చెప్పవచ్చు. ఇదండీ నగరంలోని పాతవూరు 'మున్సిపల్' షాపింగ్ కాంప్లెక్స్ (బ్లాక్ -1)దుస్థితి. ఈ షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించి వివరాల్లోకి వెళితే.. నగరంలోని పాతవూరు (తాడిపత్రి బస్టాప్ వద్ద)లో గాంధీ విగ్రహం పక్కన వున్న 'మున్సిపల్' షాపింగ్ కాంప్లెక్స్ (బా ్లక్-1) నిర్మాణం 1993-94 సంవత్సరాలల్లో దాదాపు 26షాపు రూములు గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మించారు. అలాగే 1996 సంవత్సరంలో మరో 13 షాపు రూములు నిర్మించి, అప్పటి పురపాలక సంఘం చైర్మన్ ప్రభాకర్ చౌదరి, ఎమ్మెల్యే కె.రామకృష్ణతో పాటు పాలక సభ్యులు ప్రారంభోత్సవం చేశారు. అప్పటి నిర్మాణం పిల్లర్ సిస్టమ్ లేకుండా గోడలు కట్టి నిర్మించినట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే నాణ్యత ప్రమాణాలు కూడా పెద్దగా లేకపోవడంతో కనీసం ఈ కాంప్లెక్స్ మనుగడ 30 ఏళ్లు కూడా సాగించలేకపోతోంది. కనీసం ఒక ఇంటిని నిర్మించుకుంటే దాని మనుగడ 50 నుంచి 70 ఏళ్ల వరకు కొనసాగేలా చూస్తారు. అయితే ఈ షాపింగ్ కాంప్లె క్స్ మాత్రం 30 ఏళ్లు కాకుండానే శిథిలావస్థకు చేరుకుని ఎక్కడికక్కడ పెచ్చులు లేచిపోవడం, గోడలకు క్రాక్‌లు రావడం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లో కొందరు మెయిన్ రోడ్డుకు వున్న షాపుల్లో వ్యాపారలావాదేవీలు నిర్వహిస్తుండగా వెనుకవైపు కూరగాయల మార్కెట్ నిర్వాహకులు కూరగాయా నిల్వ, వ్యాపారాల కోసం వినియోగి స్తున్నారు. అయితే ఈ షాపింగ్ కాంప్లెక్స్ మనుగడపై గతంలో ఆరా తీసిన 'ముని ్సపల్' యంత్రాంగం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు నివేదికన అందించాలని కోరింది. ఈ క్రమంలోనే జెఎన్‌టియూకు చెందిన ఇంజనీరింగ్ నిపుణలు ఈ షాపింగ్ కాంప్లెక్స్ (బిల్డింగ్‌ను) ఉపయోగించుకోవడానికి అనువుగా లేదని,ఎపుడైనా కూలిపోయే ప్రమాదం వుందని (స్ట్రక్చరల్ స్టెబిలిటీ రిపోర్టు) నివేదికను మే 15, 2021న నగరపాలకసంస్థకు అందజేసింది. ఈ నివేదిక అందించి ఇప్పటికి రెండేళ్లు అవుతున్నా ఎందుకు అధికార, పాలవర్గం నిర్లక్ష్యం వహిస్తోందో అంతుచిక్కని విషయం. నివేదిక అందుకున్న తర్వాత కౌన్సిల్‌లో తీర్మాణం చేసి తర్వాత నిబంధనల మేరకు నోటీసులు అందజేసి ఆ షాపింగ్ కాంప్లెక్స్ తగు చర్యలు తీసుకోవాల్సి వుంది. అయితే కొందరు షాపుల నిర్వాహకులు నగరపాలకసంస్థలో వున్న ఉద్యోగుల పరిచయాలతో రాజకీయ సిఫారసులు చేయించి సంబంధిత అధికారులపై ఒత్తిడి తెచ్చి ఈ తతంగం మిగతా 4 లో

# యువగళానికి వీచిన జనప్రభంజనం

- జోరుగా, హుషారుగా సాగిన పాదయాత్ర
- దారిపొడువున వినతుల వెల్లువ
- యువనేత భరోసాతో పార్టీ వర్గాల్లో నూతనోత్సాహం
- గ్రాండ్ సక్సెస్ సాధించిన పల్లె



పంచుమర్తి అనూరాధను సన్మానిస్తున్న దృశ్యం



నారాలోకేష్ వెంబడి పాదయాత్రలో నడుస్తున్న పల్లె

**శ్రీసత్యసాయి జిల్లా, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:**

యుగళం పాదయాత్రకు పుట్టపర్తి నియోజకవర్గంలోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ నెల 21వ తేదిన పుట్టపర్తి నియోజకవర్గంలోకి అడుగిడగానే వేలాది మంది జనసమూహంతో మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి జనహారతులతో గజమాలతో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్‌ను ఘనంగా స్వాగతించారు. 22 నుండి 24 వరకు మూడు రోజుల పాటు విరామం ప్రకటించి నారాలోకేష్ ఓబుళదేవర చెరువు సమీపంలో విడిది చేశారు. ఉగాది వేడుకలను సైతం అక్కడే జరుపుకున్నారు. తిరిగి 25 నుండి పాదయాత్ర ప్రారంభం కావడంతో పల్లె రఘునాథ్ రెడ్డి పిలుపుమేరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి అసంఖ్యాకంగా జనం తరలిరావడంతో యువగళం పాదయాత్ర జనసంద్రంగా మారి యువనేత లోకేష్ వెంట జనప్రవా హంలా నడిచారు. యువనేత నారా లోకేష్ 51వ రోజైన ఆదివారం 14 కిలో మీటర్లు పూర్తి చేసుకొని మొత్తం 650 కిలోమీటర్లకు చేరువయ్యారు. మూడురోజుల పాదయాత్రలో నియోజకవర్గంలోని ప్రజలు జోరుగా, హుషారుగా యుగళం పాదయాత్రలో పాల్గొని తమ ఉత్సాహాన్ని ప్రదర్శించారు. పల్లె రఘునాథ్ రెడ్డి మరియు యువనేత లోకేష్ ఫోటోలు కలిగిన టీషర్టులను ధరించి జెండాలను చేతబూని పాదయాత్రలో యువకులు హాల్‌చల్ చేశారు. లోకేష్ పాదయాత్రలో దారిపొడవునా ప్రజల నుండి వినతులు వెల్లువెత్తగా అందుకు లోకేష్ స్పందిస్తూ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని చెబుతూ హామీలు ఇచ్చారు. పార్టీ శ్రేణులు చేసిన నినాదాలతో రహదారి వెంబడి పాదయాత్ర హోరెత్తింది. దారి వెంబడి ప్రజలతో లోకేష్ చేతులు కలుపుతూ, ఆత్మీయతను పంచు కుంటూ ముందుకు సాగుతున్నారు. ప్రతి రోజూ ఉదయం విడిది ప్రాంతంలో వందలాది మంది అభిమానులతో లోకేష్ విత్ సెల్ఫీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అభిమానుల్లో నూతనోత్సాహాన్ని నింపుతున్నారు. యువనేత పాదయాత్రకు మహిళలు, వృద్ధులు, చిన్నారులు సైతం సంఘీభావం తెలుపుతుండడం విశేషం. నియోజకవర్గ వ్యాప్తంగా లోకేస్ పాదయాత్రకు సంఘీభావం తెలపడానికి అసంఖ్యాకంగా జనం తరలిరావడంతో మూడు రోజులుగా లోకేష్ యువగళం పాదయాత్ర జనసంద్రంగామారింది. దీనికి తరలివచ్చిన వారందరూ ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి భోజనసౌకర్యాలు కల్పించారు. నియోజకవర్గంలో మూడురోజుల పాటు జరిగిన పాదయాత్ర విజయవంతం అయ్యేందుకు ఆయన అహర్నిశలు శ్రమించడం పట్ల లోకేష్ ప్రత్యేకంగా అభినందించినట్లు తెలుస్తున్నది. పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్ళేందుకు పాదయాత్ర స్థలానికి చేరుకుంటున్న వారందరినీ యువనేతతో కలిపి వాటిపరిష్కారానికి భరోసా ఇప్పిస్తూ వచ్చారు. యువనేత మిగతా 4 లో



భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నారాలోకేష్, పల్లె



వాల్మీకి చిత్రపటాన్ని అందిస్తున్న తెదేపా వాల్మీకి సంఘం నాయకులు

# పోరాటం ఆగదు

- ఉద్యోగుల హక్కుల కోసం ఏప్రిల్ నెలలో ఉద్యమం - ప్రభుత్వం జీతాలు ఏరోజు వేస్తారో తెలియని పరిస్థితి
- తమ హక్కుల కోసమే పోరాటం - ఏపిజిఈఏ రాష్ట్ర అధ్యక్షులు కెఆర్.సూర్యనారాయణ





సభలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ నిరసన ప్రదర్శనలో రాష్ట్ర నాయకులు

**అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో**

తనపై కేసులు పెట్టినా.. అరెస్టులు చేసినా.. జైలుకు వేసినా.. ఆఖరుకు ఉద్యోగంనుంచి తొలగించినా ఉద్యోగులు, వారి హక్కుల కోసం పోరాటం ఆగదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్.సూర్యనారాయణ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని అనంతపురంలో ఏర్పాటు చేసిన జిల్లా కౌన్సిల్ సమావేంలో ఆయన పాల్గొన్నారు. అనంతపురం జిల్లా శాఖ అధ్యక్షుడు బి.గోపికృష్ణ అధ్యక్షతన వహించిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. రాష్ట్రంలో ఉద్యోగు లకు జీతాలు ఎప్పుడు వేస్తారో తెలియని అనిశ్చిత పరిస్థితి నెలకొని ఉందన్నారు. ఇవన్నీ ప్రభుత్వ ఉద్యోగులమీద తమకు ఉన్న బాధ్యతతోనే ప్రభుత్వంతో చర్చిస్తున్నామన్నారు. అందుకే రాష్ట్ర గవర్నర్‌ను సైతం కలిశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వారికి హక్కుగా సంక్రమించిన డిఎలు, జిపిఎఫ్, ఎపిజిఎల్ ఐసిల డబ్బులను ప్రభుత్వం వాడుకుందన్నారు. దీనిపై తాము ప్రశ్నిస్తే తమకు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజలకు మధ్య చిచ్చు పెడుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల జిపిఎఫ్ ఖాతాలలో ఉన్న 12వేల కోట్లుప్రభుత్వం వాడుకుందని, వీటి గురించి కాగితాల మీద చూపించడం తప్పించి ఇప్పటి వరకు ఎలాంటి చెల్లింపులు చేయడం లేదన్నారు. గడచిన 12 నెలలుగా పిఎఫ్ డబ్బులను జమ చేయకుండా ఆ డబ్బులనుకూడా వాడుకోవడం పిఎఫ్ ఆర్డి చట్టాన్ని ఉల్లంఘించినట్లేనన్నారు. ధరల సూచీకి అనుగుణంఘా కేంద్రం ఒక శాతం, రాష్ట్రం 0.9 శాతం ఇచ్చే ఏడు విడతల డిఎలు ఇవ్వలేదని, ఏపిజిఎస్ఐ డబ్బులను కూడా ఆరు నెలలుగా పెండింగులు ఉంచారన్నారు. ప్రభుత్వం ఏపిజిఎల్ఐలకు సంబంధించి 25 వేల కోట్లు వాడుకుని ఇప్పటికీ ఇవ్వకుండా తాత్సా రం చేస్తోందన్నారు. ఇక పిఆర్సి బకాయిలు ఉద్యోగి రిటైర్డ్ అయిన తరువాత ఇస్తామని జిఓ ఇచ్చారని ఇది ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. వీటన్నింటినీ పరిష్కరించాలని వెళితే.. చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారు. తప్పించి పరిష్కారం దిశగా ఆలోచించడం లేదన్నారు. వీటిపై ముఖ్యమంత్రిని కలుద్దామంటే కలవనీయకుండా అడ్డుకుంటున్నారని ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రికి తెలుసా లేదా అన్నది అర ్థం కావడం లేదన్నారు. తమను ముఖ్యమంత్రితో కలవనిస్తే వీటన్నింటినీ ఆయనకు కూలంకుషంగా వివరిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీతాలు ఎప్పుడు ఇస్తారో కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందని, ఖచ్చితమైన పే డే తేదిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, ప్రభుత్వం వాడుకున్న డబ్బులు గురించి అడిగితే మంత్రులు, ఉన్నతస్థాయి ఉద్యోగులు పొంతన లేని సమాధానాలు చెబుతూ తప్పించుకుంటున్నారన్నారు. దీని వల్ల ప్రభుత్వ ఉద్యోగులలో గందరగోళంతో కూడిన ఆదోళన నెలకొం దన్నారు. అందుకే దీనిపై మీడియా ద్వారా సమాధానం ఇవ్వాల్సి వచ్చిందన్నారు. ఆగస్టు ఎనిమిదవ తేది 2022న పార్లమెంట్‌లో ఎంపి కేశినేని అడిగిన ప్రశ్నకు 66,688 మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి రూ.486 కోట్లు ప్రభుత్వం విత్ డ్రా చేసుకుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన బకాయిలపై ఇంతకంటే రుజువు ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు. వీటిపై అధికారు లు, మంత్రులు ఎవరికి తోచిన విధంగా వారు సొంతన లేని సమాధానాలు ఇస్తున్నారన్నారు. వీటన్నింటిపైనా తమకు ముఖ్యమంత్రి ఒక అవకాశం ఇస్తే పూర్తి వివరాలు ఆయనకు తెలియజేస్తామన్నారు. 12వ పిఆర్‌పి అమలు చేయాల్సిన తరుణంలో పాత బకాయిలు పేరుకునిపోయాయని, ప్రభుత్వ ఉద్యోగుల సొమ్మును వాడుకున్నారని వాటన్నింటినీ తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన రాజకీయ హామీలు, ఆర్థిక హామీలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో ఏప్రిల్ నుంచి పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అంతకు మునుపు ఆయనను జడ్పి నుంచి సమావేశపు సభాస్థలి వరకు ఓపెన్ టాప్ జీపులో ఊరేగింపుగా మిగతా 4 లో

# బిసిలకు పుట్టినిల్లు తెలుగుదేశం పార్టీ

- ఈ వర్గాలకు ఆర్థిక, రాజకీయ ప్రోత్సాహానికి పార్టీ కట్టుబడి ఉంది - అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రత్యేక చట్టం తెస్తా - టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్



బిసిలను ఉద్దేశించి మాట్లాడుతున్న నారాలోకేష్

**శ్రీసత్యసాయిజిల్లా, మార్చి 26, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్రంలో బిసిలకు తెలుగుదేశం పార్టీ పుట్టినిల్లు అని, ఆ వర్గాల ఆర్థిక, రాజకీయ అభ్యున్నతికి పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ అన్నారు. ఆదివారం యువగళం పాదయాత్రలో భాగంగా పగడాల వారిపల్లి వద్ద ఏర్పాటు చేసిన బిసి వర్గాల ప్రతినిధులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. బిసి వర్గాల ప్రతినిధులు ఆయా సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం పలు అంశాలను నారాలోకేష్ దృష్టికి తీసుకురాగా, ఆయన ప్రతిస్పందిస్తూ అధికారంలోకి రాగానే సత్వర అమలు కోసం ప్రత్యేక చొరవ చూపుతానని భరోసా ఇచ్చారు. బిసిలే వైసిపికి బ్యాక్ బోన్ అని మాయ మాటలు చెప్పి అధికారంలోకి రాగానే జగన్ రెడ్డి బిసి వర్గాల వెన్ను విరిచారన్నారు. బిసి వర్గాల సంక్షేమానికి నిధులు సాధిస్తాడని గోరంట్ల మాధవ్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపితే, ఆయన విప్పిచూపిస్తూ వికృత చేష్టలకు పాల్పడడం విచారకరమన్నారు. మాజీ మేయర్ పంచుమర్తి అనూరాధ శాసన మండలి సభ్యురాలిగా గెలుపొంది సంచలనం సృష్టించిందని అభినందిస్తూ ఆమెను అక్కడ సన్మానించారు. వడ్డెర్ల చేతిలో ఉన్న మైన్‌లను వైసిపి నాయకులు లాక్కున్నారని, అధికారంలోకి రాగానే వాటిని తిరిగి కట్టబెడతానన్నారు. ఎక్స్‌ప్లోజివ్ లైసెన్స్ ఇవ్వాలని రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని వడ్డెరలు కోరగా, అందరితో చర్చించి విషయం నిర్ణయం తీసుకుంటానని, వడ్డెర్లకు ఈ ఎన్నికల్లో ఖచ్చితంగా పార్టీ ప్రాధాన్యత కల్పిస్తుందని హామీ ఇచ్చారు. వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చే అంశం కేంద్రం వద్ద ఉందని, వాల్మీకుల సంక్షేమానికి కార్పోరేషన్ ఏర్పాటు చేసి అత్యధిక నిధులు కేటాయించాలని,జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని కోరగా, నారాలోకేష్ స్పందిస్తూ వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలోకి చేర్చేందుకు టిడిపి కృత నిశ్చయంతో ఉందని, ఫెడరేషన్ లేదా కార్పోరేషన్ ద్వారా అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి చేయూతనందిస్తానన్నారు. మొట్టమొదట వాల్మీకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించింది టిడిపినే అన్నారు. అన్ని రకాలుగా వాల్మీకి బోయలకు ప్రోత్సాహాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపి నాలుగురోజుల క్రితం రాయలసీమ జిల్లాల్లోని వాల్మీలకు మాత్రమే ఎస్‌టి జాబితాలోచేర్చే విధంగా అసెంబ్లీ తీర్మాణం చేయడం విడ్డూరకరమన్నారు. నాలుగు సంవత్సరాల వ్యవధి తరువాత జగన్ రెడ్డికి వాల్మీకులు గుర్తుకువచ్చారా? అంటూ ప్రశ్నించారు. కల్లుగీత కార్మికులకు గుర్తింపుకార్డులు, కార్పోరేషన్ ద్వారా నిధులు, నీరా కేఫ్‌లను ఎపిలో అమలు చేయడం, గతంలో అమలు చేసిన అన్ని ప్రోత్సాహకాలను అందిస్తామన్నారు. మత్స్య కారులకు గతంలో ఇచ్చిన సంక్షేమ పథకాలు మళ్ళీ తీసుకువస్తానన్నారు. రజకులకు వాషింగ్ మిషన్‌లు, ఇస్త్రీ పెట్టెలు ఇవ్వడంతో పాటు, 500 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా అందిస్తామన్నారు. బిసి వర్గాలకు మిగతా 4 లో

# కర్ణాటకలో మిర్చి రైతులు ప్రమాదంలో మృతి




ప్రమాదంలో మృతిచెందిన రైతులు

బొమ్మనహాళ్, మార్చి 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోవిందవాడ గ్రామానికి చెందిన బోయ కేశప్ప, వన్నూరప్ప, డ్రైవర్‌తోపాటు మరో రైతు పండించిన మిరప పంటను కర్ణాటకలోని బ్యాడిగిలో అమ్ముకోవడానికి వెళ్తుండగా కర్ణాటక రాంపురం తాలూకా తమ్మినహళ్లి బైపాస్‌లో ఆదివారం తెల్లవారు జామున గుర్తు తెలియని వాహనం బొలేరో వాహనంను గుద్దడంతో బి.కేశప్ప (38), వన్నూరప్ప(60) వీరిద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో రైతు తీవ్ర గాయాలపాలైనట్లు సమాచారం. ప్రమాదం జరిగిందని తెలిసిన వెంటనే జడ్పిటిసి మెంబర్ నీలవేణి, వైకాపా సీనియర్ నాయకులు లోకేష్ రాంపురం ప్రభుత్వాసుపత్రికి చేరుకుని అక్కడి వైద్యులతో మాట్లాడి శవ పరీక్షలునిర్వహించి వారి కుటుంబాలకు మృతదేహాలను అప్పగించినట్లు లోకేష్ తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు మృతి పట్ల గ్రామం శోకసంద్రంలో ఉందని స్థానికులు తెలిపారు. మృతుడు వన్నూరప్పకు ఒక కుమారుడు, ఒక కుమార్తె, వివాహం అయినట్లు కేశప్పకు రెండు సంవత్సరాల కుమార్తె, ఆరు నెలల బాలుడు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు.

# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడానికి కృషి చేస్తున్నందుకు హర్షం



ర్యాలీలో పాల్గొన్న బొమ్మనహాళ్ వాల్మీకి సోదరులు

బొమ్మనహాళ్, మార్చి 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని వాల్మీకి సోదరులు రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబితాలోచేర్చాలని క్యాబినెట్ ఆమోదం పొంది కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సుపై వాల్మీకి సోదరులు ఆదివారం అనంతపురంలో జిల్లా పరిషత్ నుంచి వాల్మీకి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించినట్లు ఈ కార్యక్రమం జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ ఆధ్వర్యంలోనిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున తరలి వెళ్లినట్లు మండల వైస్ ఎంపిపి కందేపల్లి రమేష్, బొల్లనగుడ్డం సర్పంచు గాదిలింగ, శీనా, ఉద్దేహాళ్ వన్నూరు స్వామి, సింగేపల్లి దేవన్న, హరేసముద్రం దివాకర్, రాము, బడిగే వన్నూరుస్వామి, దర్గాహొన్నూరుస్వామి తదితరులు తరలి వెళ్లినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులు నిరసన



గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొమ్మనహాళ్, మార్చి 26 ప్రభాతవార్త

మండలపరిధిలోని కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ఆదివారం అనంతపురంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసినట్లు పిసిసి గెలిగెట్ సభ్యులు కోరినాగరాజు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని, లౌకికత్వాన్ని ధ్వంసం చేయడానికే మోదీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ బలగాలతో రాహుల్ గాంధీని శాశ్వితంగా పార్లమెంట్ నుంచి బహిష్కరించడానికి కుట్ర పన్నారన్నారు. ఈ కుట్రలో వెనకుండి ఆర్ఎస్ఎస్ మతత్వ పార్టీలన్నీ ఏకమైనట్లు తెలిపారు. ప్రస్తుతం లౌకిక వాదులు, మతత్వ పార్టీని ఎదిరించడానికి అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షులు రుద్రరాజు ఆధ్వర్యంలో నిర్వహించినట్లు వారు తెలిపారు. మండలం నుంచి వారితోపాటు యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్, గుమ్మగట్ట మండల కన్వీనర్ లోక్‌నాథ్‌రెడ్డి, రాయదుర్గం జయన్న, కురుబ సంఘం నాయకులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి అధ్యక్షుని పుట్టిన రోజు వేడుకలు



వేడుకలను నిర్వహిస్తున్న ఉన్నం, చౌళం తదితరులు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 26 ప్రభాతవార్త

పట్టణంలో ఉన్నం క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చంన్నాయుడు జన్మదిన వేడుకలు టిడిపి రాష్ట్రఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి, టిడిపి సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జునలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, మాజీ శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ ఆర్‌జి శివశంకర్, మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డికె రామాంజినేయులు, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెకటేషులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసులురెడ్డి, మాజీ అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గోర్ల గోవిందరాజులు, మాజీ ఎంపిటిసిలు గరికపాటి హరికృష్ణ, ఒబుగానిపల్లి రాము, షామీర్, నరసాపురం మురళీ, గడ్డం రామాంజినేయులు, ఇటుకల రామాంజినేయులు, మునీర్‌ఖాన్, మాబు, మాజీ కౌన్సిలర్లు నాగరాజు, పాలబండ్ల రామన్న, దాసరి గోపి, చంద్రమోహన్, కొండన్న, కునే సాయినాథ్, బోర్లగోపాల్, యల్లప్ప, బేల్దారి రామాంజి, తలారి గోపి, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రూ. 95 లక్షలతో అభివృద్ధి పనులు



బీటీ రోడ్డుకు భూమిపూజ చేస్తున్న కాపు

డి.హిరేహాళ్ మార్చి 26 ప్రభాతవార్త

మండలంలోని దొడగట్ట గ్రామం నుండి గొడిసెలపల్లి వెళ్ళే రహదారికి మార్కెట్ కమిటీ నిధులు రూ.60లక్షలు మజూరయ్యాయి. ఈ నిధులతో తారు రోడ్డు నిర్మాణంకు ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి భూమిపూజ



అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన కాపు

చేశారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే మరికొన్ని గ్రామాలకు తారురోడ్లు నిర్మాణంకు నిధులు మంజూరు చేయిస్తానని కాదలూరు సర్పంచు లీలావతి సలహాదారులు హనుమంతరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన బరోసా ఇచ్చారు. అనంతరం మండల పరిధిలోని జాజరకల్లు గ్రామంలో సర్పంచి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టారు. ఈ డ్రైనేజీ పనులకు రూ. 35 లక్షలు మంజూరైనట్లు సర్పంచి చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రామన్న, ఆంజనేయులు, నడిపన్న, రాఘవేంద్ర, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏర్‌టెల్ నెట్‌వర్క్ అందించండి

డి.హిరేహాళ్ మార్చి 26 ప్రభాతవార్త



సేవలందించిన ఏర్‌టైల్ టవర్

డి.హిరేహాళ్ మండలం గొడిసెలపల్లి గ్రామంలో గత పది రోజులుగా ఏర్‌టైల్ టవర్ పనిచేక పోవడంతో మొబైల్ వినియోగ దారులు ఇబ్బందు లకు గురవుతున్నారు. నెట్‌వర్క్ సేవలు అందడంలేని గ్రామానికి చెందిన పలువురు వినియోగదా రులు ఏర్‌టైల్ కంపెనీ ఉద్యోగు లకు తెలిపినా ప్రయోజనం లేదని వైకాపా నాయకుడు రాళ్ళ తిమ్మారెడ్డి, సర్పంచి రాళ్ళ రామలక్ష్మి వాపోయారు. గత పది రోజుల క్రితం ఏర్‌టైల్ సిబ్బంది వచ్చి టవర్‌ను పరిశీలించి బ్యాటరీలు పాడయ్యాయని తెలిపి వెళ్ళారని వారి నుండి ఎలాంటి స్పందన లేదని పలువురు వినియోదారులు చెప్పారు. ఇకనైనా వారు స్పందించి బాచేసి నెట్‌వర్క్ సకాలంలో అందించాలని ఏర్‌టైల్ వినియోగ దారులు కోరుతున్నారు.

# జనసేన గెలుపు కోసం పనిచేద్దాం

## -పార్టీలోకి పలువురు చేరిక



పార్టీలో చేరిన వారితో జనసేన నాయకులు

చిలమత్తూరు, మార్చి 26 ప్రభాతవార్త

రాష్ట్రంలో జనసేన పార్టీ గెలుపు కోసం పనిచేద్దామని మండల జనసేన నాయకులు పేర్కొన్నారు. జనసేన పార్టీ సిద్దా్ంతాలు నచ్చి పవన్‌కళ్యాణ్ గారి ఆశయాల్లో నడవడానికి సిద్ధపడుతూ ఆ పార్టీ ఇన్‌చార్జ్ ఆకుల ఉమేష్, జిల్లా కార్యదర్శి ఎవి రమణ, మండల అధ్యక్షులు చిన్నాప్రవీణ్, నాయకులు అగ్గి శ్రీనివాసులు సమక్షంలో ఆర్‌వైఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు రాయల్‌చందు, మండలానికి చెందిన నాయకులు టిడిపి నాయకులు జయచంద్రతో పాటు చంద్రశేఖర్, రామకృష్ణ, సోమశేఖర్, హరి, ప్రకాష్, బాలాజీ, నల్లభమ్మలపల్లి గ్రామస్తులు మల్లికార్జున, రాము, రవి, రాజు, పవన్, నాగరాజు, నరేష్, కుమార్, శ్రీనివాసులు, సంతోష్, నాగభూషణ్, తదితరులు జనసేన పార్టీలోకి ఆహ్వానిస్తూ ఆకుల ఉమేష్ పార్టీ కండువా వేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొల్లకుంట శేఖర్, హిందూపురం మండల అధ్యక్షులు చక్రవర్తి, నజీర్, మనోహర్, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ కార్యదర్శి అగ్గి శ్రీనివాసులు, లేపాక్షి మండల నాయకులు లోకేష్, మల్లి, నరేష్, చిలమత్తూరు మండల ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణమూర్తి, కిరణ్, గోపి, కార్యదర్శులు రంగనాథ్, మనోహర్, హరీష్, ధర్మేంద్ర, శ్రీకాంత్, రాజశేఖర్, శివశంకర్, రాజశేఖర్, నరసింహమూర్తి, వీర మహిళా నాయకురాలు సల్మా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోడిపల్లిలో యువకుడు ఆత్మహత్య

లేపాక్షి, మార్చి 26 ప్రభాతవార్త



ఆత్మహత్య చేసుకున్న పవన్‌కుమార్ (ఫైల్‌ఫోటో)

మండలంలోని కోడిపల్లి గ్రామంలో పవన్‌కుమార్ అనే యువకుడు (22) చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు వున్నాయి. కోడిపల్లి గ్రామానికి చెందిన బోయ కృష్టప్ప కుమారుడు పవన్‌కుమార్ చదువు పూర్తి చేసి వ్యవసాయం చేసుకునేవాడని, చెడు వ్యసనాలకు బానిసై మద్యం సేవించి తరుచూ గొడవపడుతుండడంతో శనివారం రాత్రి తండ్రితో తాగడానికి డబ్బులు ఇవ్వలేదని గొడవపడి అలిగి వెళ్లి గ్రామ సమీపంలోని చింతతోపులో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ లక్ష్మీపతి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# సార్ డెనిమ్ కర్మాగారంలో అగ్నిప్రమాదం



కర్మాగారంలో మంటలు ఎగిసిపడుతున్న దృశ్యం



మంటలు అర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

లేపాక్షి, మార్చి 26 ప్రభాతవార్త

లేపాక్షి సమీపంలోని సార్ డెనిమ్ ప్రైవేటు కంపెనీలో విద్యుదాఘాతంతో పెద్దఎత్తున అగ్నిప్రమాదం జరిగింది. శనివారం రాత్రి 11 గంటల సమయంలో కంపెనీ మెటీరియల్ గోదాములో పెద్దఎత్తున మంటలు రావడంతో అప్రమత్తమైన కంపెనీ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది హుటావుటిన కంపెనీ వద్దకు చేరుకుని దాదాపు రెండు గంటల పాటు మంటలు ఆర్పడానికి ప్రయత్నించారు. అయితే ప్రమాదం జరిగిన నష్టాన్ని కంపెనీ వారు అంచనా వేయడంలో నిమగ్నమయ్యారు. ఈ ప్రమాదంపై ఇప్పటి వరకు లేపాక్షి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. గత ఏడాది కూడా ఏప్రిల్ 4వతేదీన ఇలాంటి ప్రమాదం ఇదే గోదాములో జరిగి పెద్దఎత్తున నష్టం వాటిల్లడం జరిగింది. ఈ ఏడాది కూడా దాదాపు అదే సమయంలో అదే గోదాములో ప్రమాదం జరగడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సంఘటనపై సంబంధిత అధికారులు పూర్తిగా పరిశీలించి దర్యాప్తు చేస్తే తప్పా నిజాలు తెలిసే అవకాశాలు లేవు.

# రైతులకు అందుబాటులో స్వరాజ్‌ట్రాక్టర్

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 26 ప్రభాతవార్త



ట్రాక్టర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం కేంద్రంలో స్వరాజ షోరూం ప్రారంభోత్సవం లో కళ్యాణ దుర్గం ప్రజలకు రైతులకు స్వరాజ్ ట్రాక్టర్ అందు బాటులోఉంటుందని రీజనల్ మేనేజర్ మనోజ్‌కుమార్ డిలర్షిప్ ఎరిస్వామి, కంపెనీ రీజనల్ మేనేజర్‌రంగస్వామి, సేల్స్ మ్యాన్‌లు, రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి అధ్యక్షుని పుట్టిన రోజు వేడుకలు



వేడుకలను నిర్వహిస్తున్న ఉమా తదితరులు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 26 ప్రభాతవార్త

పట్టణంలోని ఎన్టీఆర్ భవన్‌లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చంన్నాయుడు జన్మదిన వేడుకలు టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాకేక్ కట్ చేసి టిడిపి నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ దొడగట్ట నారాయణ, బ్రహ్మసముద్రం మండలం కన్వీనర్ శ్రీరాములు, కళ్యాణదుర్గం రూరల్‌మండల కన్వీనర్ మల్లికార్జున, రా ష్ట్ర తెలుగు యువత కార్యదర్శి విరుపాక్షి, సీనియర్ నాయకుడు కిష్టప్ప, కామక్కపల్లి నాగరాజు, బంట్రోతు మంజు, బొమ్మయ్య, మల్లయ్య, హనుమంతరాయుడు, నర్సప్ప, ప్రసాద్, తితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన వైఎస్‌ఆర్‌సిపి నాయకుడు ఎల్.లోకేష్

బొమ్మనహాళ్, మార్చి 26 ప్రభాతవార్త



ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని గోవిందవాడ గ్రామానికి చెందిన డి.కేశవప్ప ఒన్నూరు స్వామి అనే రైతులు వారు పండించిన మిరప పంటను కర్ణాటకలోని బ్యాడ్గిలో అమ్ముకోవడానికి వెళ్తుండగా ఆదివారం తెల్లవారు జామున గుర్తు తెలియని వాహనం బలోరాకు ఢీ కొనడంతో అక్కడికక్కడే ఇద్దరు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి గోవిందవాడ వైఎస్‌ఆర్‌సిపి సీనియర్ నాయకుడు ఎల్ లోకేష్ ఒక్కొక్క కుటుంబానికి పదివేలు రూపాయలు ఆర్థిక సాయం అందించినట్లు వారు తెలిపారు. కర్ణాటక రాంపురం తాలూకా సమ్మెహళ్లి బైపాస్ వద్ద ఈ ప్రమాదం జరిగిందని వారు తెలిపారు. ఒకే గ్రామంలో ఇద్దరు మృతిచెందడంతో గ్రామం శోక సముద్రంలో మునిగిపోయిందని గ్రామస్తులు తెలిపారు.

# వడ్డెర్లను ఎస్టీ జాబిలాలో చేర్చాలి

మడకశిర మార్చి 26 ప్రభాతవార్త;



రాజేష్‌బాబు

ఆంధ్రప్రదేశ్‌లో బోయ వాల్మీకి లను ఎస్టీ జాబిలాలో చేర్చడంపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి తీసుకొన్న నిర్ణయం చాలా శుభపరిణామమని రాష్ట్ర వడ్డెర్ల సంఘం నాయకులు,బిసి సాధన కమిటీ సమితి అధ్యక్షులు పల్లపు ఎన్.రాజేష్‌బాబు తెలిపారు.అలాగే మన తెలుగు రాష్ట్రాల్లో వడ్డెర్లు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా చాలా వెనుకబడి ఉన్నారని కావున వడ్డెర్లను కూడా ఎస్టీ జాబితాలో చేర్చాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని పలుమార్లు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సత్యపాల్ కమిటీని పునరుద్దరణ చేసి నిధులు కేటాయించి వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# పావగడ నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధికి కృషి

## - ఎమ్మెల్యే వెంకటరమణప్ప



సమావేశాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణప్ప

పావగడ, మార్చి 26 ప్రభాతవార్త

పావగడ నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయడమే నా ధ్యేయమని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వెంకట రమణప్ప పేర్కొన్నారు. రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన మున్సిపాలిటీ భవనాన్ని ఆదివారం ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది కలిసికట్టుగా పని చేస్తున్నారని వారిని అభినందించారు. పట్టణంలోని ఎండకాలం కూడా నీటి సమస్య తలెత్తకుండా అనేక చర్యలు తీసుకోవడంతో నీటి సమస్య లేదన్నారు. పట్టణానికి సమీపంలో 22 కోట్లతో హాస్టల్ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. రెండు కోట్లతో సిరా రోడ్డులో సిమెంట్ రోడ్డు 50 లక్షలతో మురికి కాలువల నిర్మాణాలకు కూడా నేడు భూమి పూజ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే తాలూకాలో వంద కోట్లతో తారు రోడ్ల నిర్మాణం జరుగుతున్నట్లు తెలిపారు. తాలూకాలో నీరావరికి అధిక ప్రాధాన్యతనిస్తూ 25 కోట్ల రూపాయలతో చెక్‌డ్యాంలను కూడా నిర్మించినట్లు తెలిపారు. అప్పర్ భద్ర, ఎత్తినహొలె ప్రనాజెక్టుల ద్వారా తాలూకాను కరువు పీడిత విముక్తి తాలూకాగా చేసి మల్నాడు ప్రాంతంగా తీర్చి దిద్దడమే ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. 8 కోట్ల రూపాయల నిధులతో డిగ్రీ కళాశాలలో హాస్టల్ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలు శశికళ బాలాజీ, మాజీ మున్సిపల్ అధ్యక్షులు జిఎస్ ధర్మపాల్, గుర్రప్ప, ఫజలుల్లా, వేలురాజు, కౌన్సిలర్లు, సురేష్‌బాబు, వెంకటరమణ, నాగభూషణరెడ్డి, సుబ్రహ్మణ్యం, మహిళా కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రమోద్‌కుమార్, అవినాష్, కిరణ్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నేమ్ బోర్డులే లేవే.. !

## - రికవరీకి ఆదేశించిన గ్రామ సభ ఉద్యోగులు

## - బల్క్ మిల్క్ నిర్మాణపు సిమెంట్ ఎక్కడ..?

అగళి, మార్చి 26 ప్రభాతవార్త



గ్రామ సభ జరుగుతున్న దృశ్యం

ఉపాధి హామీ పథకం జరిగిన పథకం పనులు సక్రమంగా జరిగాయా లేదా.. చేసిన పనులు ఉన్నాయా.. చేయని పనులకు బిల్లులు చేశారా.. కూలీ లకు డబ్బులు చేరిందా లేదా, బోగస్ మస్టర్లు వేశారా అన్న దానిపై గ్రామ సభలను నిర్వహిస్తారు. అందులో భాగంగా అగళి, ఇరిగేపల్లి గ్రామం లో సర్పంచులు లక్ష్మమ్మ, హనుమంతరాయప్ప, లక్ష్మమ్మ లింగరాజు అధ్యక్షతన గ్రామ సభలు జరిగాయి. అగళి గ్రామ సభలో జరిగిన ఉపాధి పనులపై సభ జరిగింది. కూలీలు తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. చేసినపనులకు నేమ్ బోర్డులు పెట్ట లేదని అగళి, ఇరిగేపల్లిగ్రామ సభలో డిఆర్‌పిలు తెలిపారు. 540 బస్తాల సిమెంట్‌ను బల్క్ మిల్క్ సెంటర్ కోసం డ్రా చేసుకున్నారు కానీ వాటిని దేనికి వాడారో అర్థం కావడం లేదన్నారు. అగళి, ఇరిగేపల్లి రెండు గ్రామ సభల్లోనూ బల్క్‌మిల్క్ సెంటర్‌కు సిమెంట్ తీసుకుని సదరు సిమెంట్‌ను వేరొకచోట నిర్మాణానికి వాడుకున్నట్లు ముఖ్యం గా అవెన్యూ ప్లాంటేషన్, అగళి ఇరిగేపల్లిలో కూడా లేవని డిఆర్‌పిలు తెలుపగా వాటిస్థానంలో కొత్తమొక్కలను నాటుతామని తెలిపారు. డిఆర్‌పిలు భారతి, లక్ష్మిదేవి, ఎస్ఆర్‌పి మల్లికార్జు, టిఎ దివాకర్, ఈసి శ్రీధర్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఇందులోపాల్గొన్నారు. ఇరిగేపల్లి,అగళిలో మొత్తం56 పనులకు గాను 35లక్షల56వేలు ఖర్చుచేసినట్లు వారుతెలిపారు. ఇందులో 3.31 లక్షలు మెటీరియల్ పేమెంట్స్1670 మొక్కల్లో 440 మొక్కలు ఇరిగేపల్లిలో మిగిలినట్లు తెలిపారు. ఇందుకుగాను 3.08లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. అగళి డిఆర్‌పి లక్ష్మిదేవమ్మ మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనులకు గాను 34 పనులు జరగగా 29.50 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇరిగేపల్లి, అగళిలో కూడా పాల శీతలీకరణ కేంద్రం నిర్మాణానికి తీసుకున్న సిమెంట్ గురించి ప్రస్తావన వచ్చింది. మొక్కలు లేని స్థానంలో మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు రవి, విజయ్ పాల్గొన్నారు.

# రద్దైన ఆర్టీసీ బస్సు సర్వీసులను పునరుద్దరించండి

## కళ్యాణదుర్గం- మడకశిర డిపో మేనేజర్లకు విన్నపం

అమరాపురం, మార్చి 26 ప్రభాతవార్త



కళ్యాణదుర్గం డిపో నుంచి వయా అమరాపురం గుడిబండ మదిగిరి నుంచి బెంగళూరు సర్వీసును ఆర్టీసీ అధికారులు రద్దు చేయడం ద్వారా ఈ ప్రాంతం నుండి అత్యధికంగా బెంగళూరుకు వెళ్ల ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతం నుంచి అనేక మంది యువకులు బెంగళూరులో ఉపాధి కోసం వెళ్లడం ద్వారా వారి కుటుంబ సభ్యులు వెళ్లి వచ్చేందుకు అనుకూలంగా ఉన్న కళ్యాణదుర్గం బెంగళూరు వయా అమరాపురం బస్సు సర్వీసులు పునరుద్దించాలని అమరాపురం, గుడిబండ, రొళ్ల ప్రాంతాల ప్రయాణికులు కళ్యాణదుర్గం ఢిపో మేనేజర్‌కు తక్షణం బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని వేడుకున్నారు. అదే విధంగా మడకశిర నుంచి హిందూపురం శివరం సర్వీసు రాత్రి వేళల్లో హిందూపురం నుంచి అమరాపురంకు వచ్చేదని. ప్రస్తుతం మడకశిర నుంచే రాత్రి అమరాపురంకు వచ్చే విధంగా అధికారులు మార్పు చేయడం ద్వారా పట్టగూళ్ల చింత పండు మార్కెట్‌కు తదితర పనుల నిమిత్తం వెళ్లిన ప్రయాణికులు సౌకర్యంగా ఉన్న సర్వీసులను హిందూపురం మీదుగా అమరాపురం మడకశిర కు వచ్చే విధంగా మడకశిర డిపో అధికారులను ప్రయాణీకులు కోరుతున్నారు. అదే విధంగా హిందూపురం ఢిపో నుంచి మధ్యాహ్నం వేళ అమరాపురం నుంచి తిరుపతి నెల్లూరు సర్వీసు ఉండేదని దాన్నీ కూడా అధికారులు పునరుద్దరించడం ద్వారా అత్యధిక సంఖ్యలో అమరాపురం, మడకశిర, గుడి బండ రొళ్ల మండలాలల నుంచి విద్యార్థులు నెల్లూరు తిరుపతిలో చదువుతుండటం ద్వారా వారి తల్లిదండ్రులు వెళ్లేందుకు అనుకూలంగా ఉన్న అమరాపురం నుంచి తిరుపుతి నెల్లూరు సర్వీసులను ఏర్పాటు చేయాలని ప్రాంత ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

03ATP26_03ATP26.qxd 26-03-2023 PM 11:28 Page 1



# ఆదర్శ ప్రాయుడు ముడార్ వేణుగోపాల్

అనంతపురం సిటీ, మార్చి 26 ప్రభాతవార్త

సమాజాన్ని సంస్కరించడానికి ఆనాడు పాలకులకు వ్యతిరేకంగా గళ మెత్తిన ముడార్ వేణుగోపాల్ చిరస్మరణీయుడని పలువురు వక్తలన్నారు. విప్లవ యోధుడు ముడార్ వేణుగోపాల్ 88వ జయంతి వేడుక ఆదిఆవరం ఘనంగా జరిగింది. స్థానిక జడ్పి సమావేశ మందిరంలో జరిగిన కార్యక్ర మా నికి జట్టి జయరాం అధ్యక్షత వహించారు. సీనియర్ కవులు డాక్టర్ రాదేయ, నబి రసూల్, ఆనాటి విప్లవ సహచరులు లోచర్ల విజయభాస్కర్‌రెడ్డి, ఆలీ ఖాన్, పెన్షనర్ల సంఘం అధ్యక్షులు అబ్దుల్ సత్తార్, మానవ హక్కుల సం ఘం రాష్ట్ర నాయకులు ఎస్ఎంబాషా, ప్రజాహిత సాహితి నిర్వహకులు ముడార్ సుధీర్ తదితరులు వేణుగోపాల్ ఆదర్శప్రాయ జీవితం గురించి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ పితికి రమేష్‌నారాయణ, మానవత సంస్థ తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, అనంత జరసం అధ్యక్షులు సాకే శ్రీహరి, జరసం కార్యదర్శి కొత్తపల్లి సురేష్, రియాజుద్దీన్, షరీఫ్, చెట్ల మధుర శ్రీ తదితరులు పాల్గొన్నారు.



ముడార్ వేణుగోపాల్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కుటుంబీకులు, సన్నిహితులు



కవి మురళీ కృష్ణను సత్కరిస్తున్న ముడార్ వేణుగోపాల్ కుమారుడు

# పిడిఎస్ బియ్యం పట్టి వేత

అనంతపురం క్రైం, మార్చి 26 ప్రభాతవార్త

అక్రమ రవాణాకు పాల్పడుతున్న గుజ్జల సతీష్ తండ్రి పెద్దన్న (రామసాగరం, బుక్కపట్నం)కు చెందిన డ్రైవరును అనంతరం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు పట్టుకుని అనంతపురం 4వ పట్టణ పోలీసు లకు అప్పగించారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ ఆఫీసర్ ఎస్పీ కె.తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం వి అండ్ డిఎస్పీ జి.వీర రాఘవరెడ్డి పర్యవేక్షణలో సిఐ పి.సాయిప్రసాద్, డిసిటిఓ డి.విజ యలక్ష్మి, సిబ్బంది మహబూబ్ బాషా, సిఎస్‌డిటి, తహశీల్దారు కార్యాలయం, అనంతపురం మండలంకు రాబడిన పక్కా సమాచారంతో ఆదివారం 26.03.2023న ఉదయం 7:30 గంటలకు అనంతపురము జిల్లా అండ్, రుద్రంపేట లోని ఎన్‌హెచ్-44 హైవే, ఫ్లైఓవర్ కింద దాడులు నిర్వహించి అక్రమ రవాణా చేయుచున్న 33 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యంను, అశోక్ లేలాండ్ బడదోస్తే వాహన నెం.ఏపి39యుఎల్0104ను సీజ్ చేసినట్లు తెలిపారు. గుజ్జల సతీష్ తండ్రి పెద్దన్న (రామసాగరం, బుక్కపట్నం మండలం శ్రీ సత్యసాయి జిల్లా)ను డ్రైవరు, బియ్యం యజమానిగా, సత్రాల తిరుణ్‌తేజ్, తండ్రి సుబ్రహ్మణ్యం, ఆలమూరును వాహన యజమాని, పిడిఎస్ రైస్ వ్యాఆపరంలో భాగస్వామిగా గుర్తించడమైంది. ప్రజా పంపిణీ బియ్య ంను అనంతపురం టౌన్ చుట్టుపక్కల గల రేషన్ కార్డు దారులు నుంచి సేకరించి పావగడ, కర్ణాటక రాష్ట్రంలోని బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయించాలనే ఉద్దేశ్యంతో తరలిస్తున్నట్లు విచారణలో తేలింది. ఇసి చట్టం 1955లోని 6(ఎ) ప్రకారం తదుపరి అవసరమైన చర్యలు తీసుకోవడం కోసం, పైన పేర్కొన్న నింధి తులైన ఇద్దరిపై క్రిమినల్ కేసు నమోదు చేయడమైందని తెలిపారు.



పట్టుకున్న పిడిఎస్ బియ్యాన్ని చూపుతున్న పోలీసులు

# రమాదేవి కుటుంబానికి న్యాయం చేయండి

## - ఎమ్మార్పిఎస్ ఆద్వర్యంలో ఎస్పీకి వినతిపత్రం అందజేత

అనంతపురం క్రైం, మార్చి 26 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా, నార్పల మండలం బొందల వాడ గ్రామానికి చెందిన మాదిగ కె.నారాయణస్వామి, కె.నారాయణమ్మల కుమార్తె కడపల రమాదేవిని, నార్పల మండలం నడిమిదొడ్డి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ జాఫర్ అనే వ్యక్తి కడపల రమాదేవిని ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటా నని నమ్మించి, ఎవ్వరికీ తెలియకుండా ప్రేమ వ్యవహారం నడిపి, ఆమెను శారీరకంగా అనుభవిస్తూ, మోసం చేసి, పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి, అనంతపురం చెరువు కట్ట శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం దగ్గరకు తీసుకెళ్లి మార్చి 4వ తేదిన ఆమెను అతి కిరాతకంగా చంపి చెరువులో నీటి ముళ్లపొ దల లోకి పడేశాడు. ఇంత కిరాతకంగా చంపిన వాడిని వదలకుండా శిక్షించాలని ఎమ్మార్పిఎస్ నేతలు మందకృష్ణ మాదిగ తదితరులు డిమాండ్ చేశారు. కావున దయవుంచి రామదేవి చావుకు కారణమైన ఆటో డ్రైవర్ జాఫర్‌పై హత్యాచార, హత్యా నేరం కింద కేసు నమోదు చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించి, ఫిర్యాదుపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు అధికా రులు సిఐ, ఎస్ ఐ, ముగ్గురు కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసి, విచారణ జరిపి, పర్మినెంట్‌గా ఉద్యోగము నుంచి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా రమాదేవి కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ద్వారా వచ్చేటు వంటి రాయితీలే కాకు ండా ప్రభుత్వం నుంచి 50 లక్షల రూపాయలు మంజూరు చేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని వారు కోరారు.



ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మార్పిఎస్ నేతలు

# నూతన పిఆర్‌సిని ప్రకటించాలి

## - మూడు కరువు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలి - ఉపాధ్యాయ సంఘాల ఐక్య కూటమి

అనంతపురం న్యూటౌన్, మార్చి 26 ప్రభాతవార్త

ఉపాధ్యాయ సంఘాల ఐక్య కూటమి (ఎన్‌టిఏ, ఆపస్, పిఎస్‌హెచ్‌ఎంఎ, బిసిటియు, డిటిడబ్ల్యూఏ, జియుఎస్) ఉపాధ్యాయ భవన్‌లో జరిగిన సమా వేశంలో నాయకులు మాట్లాడుతూ.. నూతన పిఆర్‌సిని ప్రకటించాల న్నారు. ఎటువం టి కమిటీ లేకుండా పిఆర్‌సిని ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయులకు ప్రత్యేక ప్యాసి అమలు చేయాలన్నారు. మూడు కరువు భత్యం బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. అనంతరం పద్మావతి ఫంక్షన్ హాలులో ఏపిజి ఇఏ రా ష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు సూర్యనారాయణ, ఆస్కార్ రావు గార్లను ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టఇఏ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణ, బాలసుబ్రహ్మణ్యం, వెంకటరమణ, రాఘవేంద్ర వేణు గోపాల్, డిటిడ బ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, ప్రధాన కార్యదర్శి పిడుగు శ్రీనివాసులు, తదిత రులు పాల్గొన్నారు.



ఐక్య కూటమి నాయకులు

# గంగమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

అనంతపురం సిటీ, మార్చి 26 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో నడిమి వంక వద్ద నూతనంగా నిర్మిస్తున్న గంగమ్మ గుడి నిర్మాణానికి ఆదివారం వైసీపీ నేత చింతకుంట మధు ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. అనంతరం నగరంలో జరుగుతున్న నాలుగు వరుసల రహదారి విస్తరణపనుల వల్ల గంగమ్మ గుడి తగ్గు ప్రాంతంలోకి వెళ్లి పోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో స్థానికులు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట రామిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి గుడిని ఎత్తు పెంచాలని కోరడంతో స్పందించిన ఎమ్మె ల్యే ఆలయ పునరుద్ధరణచ ఏపడుతామని ఇచ్చిన హామీ మేరకు ఆదివారం పనులను ప్రారంభించారు. త్వరలోనే పనులను పూర్తి చేసి విగ్రహ పునఃప్ర తిష్ట చేపడుతామని వైసీపీ నేత చింతక ఉంట మధు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానికులు వడ్డే గోపాల్, కృష్ణమూర్తి, శ్రీరాములు, సరస్వతి, నాగలక్ష్మి, వసంత, తిక్కస్వామి తదితరులు పాల్గొన్నారు.



గంగమ్మ దేవాలయంకు భూమిపూజ చేస్తున్న వైసీపీ నేత చింతకుంట మధు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు చూసైనా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకోవాలి - షేక్ గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, మార్చి 26 ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు చూసైనా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుద్ధి తెచ్చుకుని ఇప్పటికైనా ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రాష్ట్రంలోని రెండు లక్షల 32వేల ఉద్యోగాల ఖాళీల భర్తీ చేయాలని వివిధ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న కావాల్సిన ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలని కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పని, సమాన వేతనం ఇవ్వాలని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్షులు, హిందీ సేవా సదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డిని డిమాండ్ చేశారు.



షేక్ గైబువల్లి

# పోలవరం ప్రాజెక్టును పూర్తి స్థాయిలో నిర్మించాలి

## - ఈ నెల 27, 28న రిలే నిరాహ్వార దీక్షలు - ఏప్రిల్ 1న జిల్లా కార్యవర్గ సమావేశం - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల జీవ నాడి పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించ కుండా 45.72 మీటర్ల ఎత్తుతో పూర్తి స్థాయిలో నిర్మించాలని జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆది వారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయించి త్వరితగతిన అభివృద్ధి పనులు ఏపట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈనెల 27, 28వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్‌ల వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టేందుకు సిపిఐ రాష్ట్ర సమితి నిర్ణయించిందన్నారు. పార్టీ జిల్లా కార్యవర్గసభ్యులు, ప్రజా సంఘాల నాయకులు సోమవారం ఉదయం 9:30 గటలకు జిల్లాకేంద్రానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 1న జిల్లా కేంద్రంలోని కా మ్రేడ్ నీలంరాజశేఖర్‌రెడ్డి భవన్‌లో పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం ఉంటుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ హాజరవుతారన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

# నేడు, రేపు మంచినీటి సరఫరాకు అంతరాయం

## - నగరవాసులు సహకరించండి కమిషనర్ రమణారెడ్డి

అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త

నగరంలోని నడిమివంక సమీపంలో టవర్‌క్లాక్ ప్రధాన రహదారి నిర్మాణం పనుల వల్ల నగరవాసులకు సరఫరా అవుతున్న తాగునీటి పైప్‌లైన్‌ను మార్పు చేయాల్సి వస్తున్నందున రెండు రోజుల పాటు మంచినీటి సరఫరాకు అంతరాయం వాటిల్లుతుందని ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ రమణారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ నూతన పైప్‌లైన్ మార్పిడి త్వరితగతిన పూర్తి చేస్తామని దీనివల్ల సోమవారం, మంగళవారం మంచినీటి సరఫరాకు అంతరాయం వాటిల్లుతుందన్నారు.

# రబీ వేరుశెనగ పంటకోత ప్రయోగాలు

ఆత్మకూరు, మార్చి 25 ప్రభాతవార్త

రబీలో సాగుచేసిన వేరుశెనగ పంటకోత ప్రయోగాలు జిల్లా వ్యవసాయా ధికారి చంద్రనాయక్ ఆధ ్వర్యంలో నిర్వహించా రు. మండల పరిధిలోని పి.యా లేరు గ్రామంలో సర్వేనెంబర్ 404- 3,45-5, గోపాల్‌రెడ్డి, ఓబుళేసు రైతులు సాగుచేసిన వేరుశెనగలో వ్యవసాయ అధికా రులు పంటకోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసా యాధికారి మాట్లాడుతూ ఎకరానికి ఎనిమిది నుంచి పది బ్యాగులు దిగుబడి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి నీలమ, ఎఎస్ఓ మమత, ఎఈఓలు సుజిత, విజయ్‌కుమార్, అతికిరెడ్డి, రైతులు, రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



వేరుశెనగ పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న అధికారులు

# రమాదేవి హత్యలో పోలీసుల నిర్లక్ష్యం

## సంఘటన స్థలాన్ని సందర్శించిన మంద కృష్ణ మాదిగ

బుక్కరాయసముద్రం, మార్చి 26 ప్రభాతవార్త

దళిత యువతి రమాదేవి హత్యలో నిర్లక్ష్యం చూపిన పోలీసులను సస్పె ండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఆదివారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో రమాదేవి హత్యజరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మృతురాలు రమాదేవి విషయంలో పోలీసుల నిర్లక్షం ఉందన్నారు. మృతు రాలు తల్లిదండ్రులు పలుమార్లు పోలీసుస్టేషన్‌కు పోయి ఫిర్యాదుచేసినా పట్టించుకోకుండ నిందుతునికే వత్తాసు పలికారన్నారు. ఇప్ప టికైన ఉన్నతా ధికారులు సీఐ, ఎస్ఐ, గ్రామ పోలీసును విధుల నుండి తొలగించి, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేయాలని ప్రభుత్వన్ని డిమాండు చేశారు. లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, పామిడి తూర్పింటి మల్లికార్జున, చిన్నఆంజనేయులు, మధు, బండారు చంద్ర, కదిరెప్ప, వెంకటేష్, పెద్దిరాజు, స్వతంత్రకు మారి, ముత్యాలమ్మ, సునీత పలుసంఘాల నాయకులు పాల్గొన్నారు.



రమాదేవి మృతిచెందిన స్థలాన్ని పరిశీలిస్తున్న మంద కృష్ణమాదిగ

# వైకాపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా వరికూటి ఓబులపతి

శింగనమల, మార్చి 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని గురుగుంట్ల గ్రామానికి చెందిన వరికూటి ఓబులపతిని వైకాపా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎంపిక చేసినట్లు వైకాపా సీనియర్ నాయకులు డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల కన్వీనర్ పట్నం నగేష్, జెసిఎస్ మండల కన్వీనర్ వెంకటరమణ, ఆ పార్టీ నాయకులు శరత్‌రెడ్డి, ఆదేష్, వైకాపా ఎస్సీ సంఘం నాయకులు నాగలగుడ్డం ఆది, నాగముని, నడిపి ఆంజినేయులు, వరికూటి రాము, బద్రి, వరికూటి శీన, అనంతయ్య, జయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటును ఎత్తివేయాలి - కాంగ్రెస్ నేతలు డిమాండ్

అనంతపురం, మార్చి 26 ప్రభాతవార్త బ్యూరో

ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం సత్యగ్రహ దీక్ష నిరసన కార్యక్రమం నిర్వహించారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యునిగా అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర సత్యగ్రహ దీక్ష నిరసన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమానికి ఏఐసిసి సభ్యులు ఎస్.శంకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి శివశంకర్ యాదవ్, జి.బి.సురేష్ పాల్గొని మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఏఐసిసి సభ్యులు శంకర్ మా ట్లాడుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వ ఏర్పడి దాదాపు 9 సంవత్సరాలు కావ స్తున్నా దేశం అభివృద్ధికి నోచక 70సంవత్సరాములు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి అంతా దేశంలో ప్రైవేట్ కార్పోరేట్ వ్యక్తులకు చౌక బా రంగా దారదత్తం చేస్తూ దేశమును సర్వనాశనం చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వానికి ప్రజలే తగు గుణపాఠం చెబుతారని, వెంటనే పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ అనర్హత వేటును రద్దు చేయాలని లేని పక్షం లో దశల వారీగా ఉద్యమ కార్యచరణ చేపడుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్య క్షులు కాపు గాజుల వాసు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నజీర్ అహ్మద్, మైనార్టీ జిల్లా అధ్య క్షులు ఫజుల్లా, ఓబిసి జిల్లా అధ్యక్షులు రామ్‌చరణ్ యాదవ్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు వై.ఆర్.కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు మసాలా రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్‌రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, సత్యగ్రహ నిరసన దీక్షలో పాల్గొన్నారు.



నిరసన దీక్ష చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

# బిసి అభ్యన్నతి జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యం.. పామిడి వీరా

## - బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీ తీర్మాణం చారిత్రాత్మకం

## - పామిడిలో జగన్‌కు పెద్దఎత్తున్న కృతజ్ఞతా సంబరాలు

పామిడి మార్చి 26 ప్రభాతవార్త

బిసి అభ్యున్నతి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఏడిసిసి బా ్యంకు చైర్‌పర్సన్ లిఖిత వైసీపీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు పేర్కొన్నారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతూ అసెంబ్లీలో తీర్మాణాన్ని అమోదిచంటంతో ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆదివారం సాయంత్రం పామిడి వీరాంజ నేయులు, లిఖిత ఆద్వర్యంలో పట్టణంలో పెద్దఎత్తున ర్యాలీ చేపట్టిన బోయ వాల్మీకులు అంబేద్కర్, వైఎస్ ఆర్, వాల్మీకి మహర్షి విగ్రహాలకు పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరా భిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిది ద్దా లన్న ఉద్దేశ్యంతో అన్నివర్గాల ప్రజలకు ఆర్థికంగా చేయూతనందిస్తూ మార్గద ర్శకులుగా నిలుస్తున్నారని తెలిపారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టిని విధంగా జగన్మోహన్‌రెడ్డి ప్రజాభ్యున్నతిని ఆకాంక్షిస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఫలితంగా ప్రజలంతా సుభిక్షింగా ఉన్నారని తెలియజేశారు. పామిడి వీరాంజనేయులు, లిఖితలు మాట్లాడుతూ బోయ వాల్మీకుల అభ్యున్నతిని ఆకా ంక్షిస్తూ అసెంబ్లీలో ఆమోదించిన ఆబిల్లును పార్లమెంట్‌కు పంపిస్తామని తెలివి న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మేమంతా రుణపడి ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో కార్పోరే షన్ల సలహాదారులు పులివెందుల ప్రవీణ్, పొగగు రామ చంద్ర, బోయ వాల్మీకులు తదితరులు పాల్గొన్నారు.



బోయ వాల్మీకులతో కలిసి ర్యాలీ చేస్తున్న పామిడి వీరాంజనేయులు, లిఖిత



జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం.

# మైట్ ఆసుపత్రిలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబరం

## - ఆయుర్వేదంపై ప్రజలను చైతన్యపరిచాలి

ఆత్మకూరు, మార్చి 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని ముట్టాల గ్రామంలో గల ప్రఖ్యాత మైట్ ఆయుర్వేద ఆసుపత్రిలో శనివారం ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని వైద్యులు ప్రశాంతి, భాగ్యలక్ష్మి సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు ప్రశాం తి మాట్లాడు తూ పల్లె ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతిష్టా త్మకంగా ఈ ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరనకు శ్రీకారం చుట్టామన్నారు. ఆయుర్వేద వైద్య ంలో దీర్ఘకాలిక వ్యాధులకు పరిష్కార మార్గా లున్నాయని, ప్రజలు ఆయుర్వేద మందులును విరి విగా వాడాలని కోరారు. ఆయుర్వేదం, హోమి యో, ప్రకృతి వైద్య విధానాల ను ప్రజలకు మరింత చేర వేసేందుకు ఈ ఉచిత వైద్య శిబిరాలు తోడ్పడుతాయన్నారు. ఆయుర్వేద వైద్యం ద్వారా అనేక సమ స్యలు, రోగాలు సమూలంగా నయమవు తాయని, వంటింట్లో ఉన్న వస్తువులు, మన చుట్టు ఉన్న మూలిక చెట్లతో అనేక రోగాలు నయ ంమవు తాయని ఆ యుర్వేద వైద్యులు ప్రజ లకు వివరించారు. ఈ వైద్యశి బరంలో దీర్ఘకాలిక వ్యాధులైన పక్షపాతం, చర్మవా ధ్యులు, షుగర్, అలర్జీ, ఆస్తమా, సంబంధిత వ్యాధులపై ఆయుర్వేద వైద్యంలో ఎలా నివారించువచ్చో ప్రజలకు తెలియజేశారు. అన్ని వ్యాధులకు వైద్య శిబరంలో పరీ క్షలు నిర్వహించి, మందులు ఉచితంగా పంపిణీ చేస్తా మన్నారు. పక్షపాతం, నరాల బలహీనత, శ్వాస సంబం దించిన వ్యాధులకు, పంచకర్మ చికిత్సలకు మెరగైన సేవలు అందిం చడంలో ప్రముఖ ఆయుర్వేద వై ద్యులు డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి స్థాపి ంచిన మైట్ ఆయుర్వేద ఆసుపత్రి పేరెన్నిక కల్గిఉందని పలువురు కొనియా డారు. వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులుకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందు లును నాగార్జున, హిమా లయ, కరళ, ఏవిఎన్, ఆయుర్వేద ఔషద కంపెనీలు అందజేశారు. సుమారు రెండు వందలుమంది వైద్యశిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు ప్రశాంతి, భాగ్య లక్ష్మి, శ్రావ్యరెడ్డి, హెడ్స్ సంస్థ సిబ్బంది నాగార్జునరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆయుర్వేద వైద్యశిబరంలో రోగులకు చికిత్సలందిస్తున్న వైద్యులు



రోగులకు ఉచితంగా మందులను అందజేస్తున్న ఆయుర్వేద కంపెనీలు

CHANGE OF NAME

I, MAKAM RAMESH BABU SAI VIKAS(Old name) S/o MAKAM VENKATARATHNAM RAMESH BABU, D.No. 4-376, Main Bazar, Madakasira, Sri Satya Sai District, Andhra Pradesh -515301, changing my name from MAKAM RAMESH BABU SAI VIKAS(Old name) to MAKAM RAMESH SAI VIKAS(New name). Hence forth, I am being called as MAKAM RAMESH SAI VIKAS for all purposes .

(TH_ATP)

CHANGE OF NAME

I, Venkata Surekha Gottumukkala (Old name) W/O Srinivasa Rao Gottumukkala, Flat No 101, Sai Raja Towers, Sarada Road, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. Changing my name from Venkata Surekha Gottumukkala (Old name) TO Venkata Surekha Gudapati (New Name). Hence forth, I am being called as Venkata Surekha Gudapati for all purposes.

(TH_ATP)

# ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు

## - అర్బన్ టిడిపి కార్యాలయంలో కేక్ కట్ చేసిన టీడీపీ శ్రేణులు



కేక్‌కట్ చేస్తున్న టీడీపీనేతలు

అనంతపురం అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం అర్బన్ టిడిపి కార్యాలయంలో అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు పురస్కరించుకుని కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ.. అచ్చెన్నాయుడునిండు నూరేళ్లు వర్ధిల్లాలన్నారు. మొన్నటి ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్‌ఎన్నికల్లో సమర్థవంతమైన పాత్ర పోషించి అభ్యర్థుల గెలుపుకు కృషి చేశారని, వైసీపీ ప్రభుత్వం కేసులతో అనేక ఇబ్బందులకు గురి చేసిన, మొక్క వోని ధైర్యంతో పార్టీ అభివృద్ధికి పాటు పడుతున్నాడని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తేవడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ అరాచకాలతో రాష్ట్రంలోని ప్రజలు విసిరిగి వేసారి పోయారని, ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మారుతి కుమార్‌గౌడ్, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, నారా యణ స్వామి యాదవ్, స్వామిదాస్, కూచి హరి, సుధా కర్‌యాదవ్, సుధాకర్ నాయుడు, విజయ్‌శ్రీరెడ్డి, స్వప్న, సంగా తేజశ్విని, గాండ్ల విశాలాక్షి, వసుందర, రమాదేవి, కవిత, వంకదారి వెంకటకృష్ణ, బంగి నాగ, కుంచపు వెంకటేష్, నివాస్‌చౌదరి, ఆటోశంకర్, ముబారక్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

రి.క.నెం.:51/2023
తేది: 25.03.2023

గ్రామ పంచాయతి కార్యాలయము
ఉరవకొండ, అనంతపురం జిల్లా

**సీల్డు టెండరు వేలము ప్రకటన**

ఇందుమూలముగా యావన్మంది ప్రజలకు తెలియచేయునది ఏమనగా, ఉరవకొండ గ్రామ పంచాయతికి చెందిన ప్రతిఫలమిచ్చు వ్యాపారములపై 2023-24 సంవత్సరమునకు గాను అనగా 31-03-2024 వరకు సుంకం వసూలు చేసుకొను హక్కులకు ఉరవకొండ గ్రామ పంచాయతి వారి గెజిట్ నోటిఫికేషన్‌లోని నియమ నిబంధనల మేరకు సీల్డు టెండరు పద్ధతిన వేలములను 29-03-2023వ తేదీ బుధవారము ఉదయం 11-00 నుండి 2-00 గంటల వరకు మాత్రమే పంచాయతీ కార్యదర్శి గారిచే గానీ లేక ఆయన అనుమతి పొందిన వారిచే గానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. రాబడిన సీల్డు టెండర్లను అదే రోజు మధ్యాహ్నం 3-00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో తెరువబడును. మరియు గ్రామ పంచాయతికి అవసరమైన రెండవ పట్టిక యందు చూపబడిన సామానులు సప్లయ్ చేయుటకు ఆసక్తి కలిగిన వారిచే ఉదయం 11-00 గం॥ల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరు సీల్డు టెండర్లు స్వీకరించబడును. రాబడిన సీల్డు టెండర్లను మధ్యాహ్నము 3-00 గ॥లకు హాజరైన టెండరు దారుల సమక్షములో టెండర్లను తెరువబడును. సీల్డు టెండర్లు దాఖలు చేయదలచిన వారు దిగువ తెలిపిన వివరములకు ఎదురుగా కనబరచిన టెండరు ధరావత్తు గ్రామ పంచాయతి కార్యాలయము నందు నగదు రూపములో మాత్రమే చెల్లించి రశీదును టెండరుకు జతపరచవలెను. ధరావత్తు చెల్లించని మరియు సకాలంలో రాని టెండర్లు తిరస్కరించబడును. ఎలాంటి కారణము లేకనే టెండరు వాయిదా వేయుటకు లేక రద్దు పరచుటకు పంచాయతీ కార్యదర్శికి సర్వాధికారము కలదు. సీల్డ్ టెండర్లు గ్రామ పంచాయతి ఆమోదమునకు లోబడి యుండును. మిగతా వివరములు మరియు సీల్డు టెండరు షరతులు కార్యాలయము పని వేళలందు విచారించి తెలుసుకొనవచ్చును.

**సీల్డు టెండర్లు వేయవలసిన వాటి వివరములు పట్టిక - I**

| వ. నెం. | వివరములు | కనీస టెండరు ధరావత్తు | అనుభవించు హక్కు కాలము |
|---|---|---|---|
| 1. | దినసరి మార్కెట్లు నందు అమ్ముకొను వారి నుండి రుసుము వసూలు చేయు హక్కు | 1,00,000/- | 01.04.2023 నుండి 31.03.2024 |
| 2. | మేకలు, గొర్రెల మార్కెట్టు నందు రుసుము వసూలు చేయు హక్కు | 1,00,000/- | 01.04.2023 నుండి 31.03.2024 |
| 3. | పంచాయతి బస్టాండు నందు రుసుములు వసూలు చేసుకొను హక్కు (స్వంత ఊరి లారీలు, ట్రక్కులు మరియు ట్రాక్టర్లు మినహాయించి) | 1,00,000/- | 01.04.2023 నుండి 31.03.2024 |
| 4. | కసాయి అంగళ్ళు | 1,00,000/- | 01.04.2023 నుండి 31.03.2024 |
| 5. | ఫ్లష్ అవుట్ పాయిఖానా నందు రుసుము వసూలు చేయు హక్కు | 1,00,000/- | 01.04.2023 నుండి 31.03.2024 |

**సీల్డు టెండర్లు వేయవలసిన వాటి వివరములు పట్టిక - 2**

| వ.నెం. | వివరములు | టెండరు ధరావత్తు | కాలము |
|---|---|---|---|
| 1. | ప్రజారోగ్య సామాగ్రి సప్లయి చేయుటకు | 500-00 | 01.04.2023 నుండి 31.03.2024 |
| 2. | బ్లీచింగ్ పౌడరు మరియు ఫినాయిల్, పొడి సున్నము, మెలాధిన్ సప్లయి చేయుటకు | 1000-00 | 01.04.2023 నుండి 31.03.2024 |
| 3. | ప్రజారోగ్య సిబ్బందికి కొబ్బెర నూనె, సబ్బులు సప్లయి చేయుటకు | 500-00 | 01.04.2023 నుండి 31.03.2024 |
| 4. | స్టేషనరీ సప్లయి చేయుటకు | 500-00 | 01.04.2023 నుండి 31.03.2024 |
| 5. | సిబ్బందికి పాదరక్షలు సప్లయి చేయుటకు | 500-00 | ఉత్తర్వులు అందిన 30 రోజులు |
| 6. | సిబ్బంది యూనిఫారం గుడ్డలు సప్లయి చేయుటకు | 500-00 | 01.04.2023 నుండి 31.03.2024 |
| 7. | రక్షిత మంచినీటి సరఫరా పథకముల యొక్క మోటారు రివైన్డింగ్ చేయుట | 500-00 | 01.04.2023 నుండి 31.03.2024 |
| 8. | వీధి విద్యుత్ దీపములు మరియు సామాగ్రి సప్లయి చేయుటకు | 1000-00 | 01.04.2023 నుండి 31.03.2024 |
| 9. | 12 మీటర్ల ఎత్తు కలిగిన హై మాస్ట్ లైట్‌పోల్ మరియు బెడ్డింగ్‌తో కలిసి 200 వాల్ట్ ఐ.యస్.ఐ. మార్క్ కలిగిన యల్.ఇ.డి. బల్బు ఆన్ అండ్ ఆఫ్ ఆటోమేటిక్ టైమర్ మిషన్ గల లైట్ 1 (ఒకటి) ఏర్పాటు చేయుటకు | 2000-00 | - - - |

**గమనిక :** సీల్డు టెండరు నందు హెచ్చు టెండరుదారునిగా నిలిచిన వారు సీల్డు టెండర్లు నిర్వహించిన రోజు సాయంత్రము 5-00 గంటల లోపల టెండరు పూర్తి మొత్తము చెల్లించవలయును. అట్లు చెల్లించని యెడల అతను సీల్డు టెండరు మొత్తము గ్రామ పంచాయతీ వారికి కట్టలేదని భావించి రెండవ టెండరుదారునిచే మొదటి టెండరు పాడిన మొత్తమును చెల్లించుకొని అతని పేరున టెండరు ఖాయం చేయబడును. రెండవ టెండరుదారుడు కూడా అదే మొత్తమును అదే సమయమునకు కట్టని యెడల మూడవ టెండరుదారునికి అదే సమయానికి అదే మొత్తమును చెల్లించుకొని ఖాయం చేయబడును. **ఇట్లు,** సం/-, ఎ.గౌస్ సాహెబ్, పంచాయతీ కార్యదర్శి, ఉరవకొండ

